నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## మల్లన్న సేవలో
# కార్మిక శాఖ మంత్రి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు కార్మిక శాఖ మంత్రివి. సుభాష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద దేవ స్థానం పీఆర్వో శ్రీనివాసరావు, అధికారులు, అర్చక స్వాములు ఆలయం మర్యాదలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న ఆయన అనంతరం శివమాల ధరించిన సందర్భంగా స్వామి వారికి శాస్త్రోక్తంగా ఇరుముడి సమర్పించారు.


ఆలయ రాజగోపురం వద్ద మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం


స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

- శ్రీశైలంలో వైభవంగా భ్రామరీ సమేత మల్లన్న రథోత్సవం
- పరవశించిన భక్తకోటి
- హెూరెత్తిన ఓం నమఃశివాయ నినాదం

# మనోహరం రథోత్సవం

శ్రీశైల మల్లన్న రథోత్సవం నయన మనోహరంగా,కన్నుల పండువగా సాగింది. మహాశివరాత్రి నాడు బుధవారం శ్రీభ్రమరాంబాదేవిని వివాహమాడిన మల్లికార్జునస్వామి మరునాడు గురువారం సాయంత్రం క్షేత్ర పురవీధుల్లో రథంపై విహరించగా భక్తకోటి పరవ శించింది.ఓం నమశివాయ.. శంభో.. శంకర నినాడం మారుమోగగా.. డప్పు శబ్దాలు ప్రతిధ్వనించగా... కళాకారుల విన్యాసాలు అబ్బురపరుచగా..రథం అశేష భక్తజనం మధ్య ముందుకు సాగింది.ఆ తర్వాత ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు .

శ్రీశైలం,మేజర్ న్యూస్:




రథోత్సవం పూజలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఈఓ


అశేష భక్తజనం మధ్య మల్లన్న రథోత్సవం

## కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

- అలరించిన ఎదుర్కోళ్ల సేవ
- భక్తిశ్రద్ధలతో స్వామి వారికి శేష,పుష్ప పల్లకీ సేవ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మహాలింగోద్భవ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం గురువారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లను నూతన వధూవరులుగా అలంకరించి ఉత్సవంగా

మిగతా 2లో


స్వామి వార్ల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు
# కృషి చేస్తాం

- గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు..
- రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ షేక్.అబ్దుల్ అజీజ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని ఉమ్మర్ అరబిక్ పాఠశాలను ఆయన జిల్లా విద్యా, మైనార్టీ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఉమర్ అరబిక్ పాఠశాలను ఎయిడెడ్ పాఠశాలగా గత ప్రభుత్వం తొలగించి విద్యార్థులను

మిగతా 2లో


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

## కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్న
## ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు..?

- తారుపూతతో ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసిన వైనం
- అసంతృప్తిగా అల్లారుదిన్నె బ్రిడ్జి మరమ్మత్తు పనులు


అల్లారుదిన్నె బ్రిడ్జి పై అసంపూర్తిగా చేసిన మరమత్తులు

## నిఘా నేత్రంలో ఇంటర్ పరీక్షలు

- ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- మార్చి 1 నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐఓ గురువయ్య శెట్టి

# మనోహరం..రథోత్సవం





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక భరితంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గురువారం స్వామి అమ్మవార్లకు రథోత్సవాన్ని వైభవం. గా నిర్వహించారు.మల్లికార్జున స్వామి,భ్రమరాంబ అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనంతరం ఆలయం ముందు ఉన్న గంగాధర మండపం వద్దకు మేళతా శాలతో తోడ్కొని వచ్చారు. అనంతరం రథశాల వద్ద ఆర్చక వేదపండితులు రథాంగపూజ, రథాంగ హెూమాధి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంలో ఉంది పూజలు చేశారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికా రి ఎం.శ్రీనివాసరావు,జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు దేవస్థానం అధికారులు రథోత్సవపూజల్లో పాల్గొన్నారు.అనంతరం సాత్విక బలిగా కొబ్బరికాయ, గుమ్మడికాయలను సమర్పించారు. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు రథోత్సవం రమణీయంగా సాగింది. రథంలో విహరిస్తున్న భ్రామరీ సమతే మల్లికార్జున స్వామిని భక్తులు కనులారా దర్శించు కుని నీరాజనాలు సమర్పించారు.ఓం నమఃశివాయ.శంభోశంకర అంటూ...భక్తులు పరమేశ్వరుడిని కీర్తించారు.రథోత్సవం ముందు కళాకారుల నృత్యాలు కోలాటాలు, డప్పువాయిద్యాలు, కళా రూపాలు, గొరవయ్యల నృత్యాలు, భాజాభజంత్రీలు,కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**పుష్కరిణిలో తెప్పోత్సవం.. :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం నుంచి పుష్కరిణి వద్దకు తోడ్కొని వచ్చారు.అనంతరం ఆలయ అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పపైకి చేర్చాడు.ఆలయ పుష్కరిణి చుట్టూ భక్తులు బారులుధీరగా తెప్పోత్సవం కనుల పండువగా సాగింది.

**నేడు పూర్ణాహుతి :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవ యాగాది క్రతువులకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించనున్నారు.ఉదయం స్వామివారి యాగశాలలో అర్చకులు,అధికారులు పూజలు నిర్వహించి పూర్ణాహుతి నిర్వ హిస్తారు.అనంతరం వసంతోత్సవం, కలశోత్సవం. త్రిశూలస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహిస్తారు.

# కన్నుల పండుగగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

(మొదటి పేజి తరువాయి)



స్వామి వార్లకు పుష్ప పల్లకి సేవ

కళ్యాణ వేదికకు చేర్చారు. పుష్కరిణిల వద్ద వేద పండితులు ఎదుర్కోళ్ల సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. నృత్యాలు చేస్తూ పూలమాలలను మార్చుకుంటూ సంబరాలను నిర్వహించారు. కళ్యాణ వేదికపై వధూవరులుగా స్వామి వార్లను కొలువుదీర్చి కళ్యాణ క్రతువులను నిర్వహించారు. వెంకయ్య చౌదరి, జయలక్ష్మి దంపతులు, డిల్లి మాధవ రెడ్డి, స్వరూప దంపతులు, ఆర్డీఓ విశ్వనాథ్, ఈఓ శ్రీనివాస్ రెడ్డి దంపతులను స్వామి, అమ్మవార్ల కళ్యాణ పెద్దలుగా కొలువుదీర్చారు. అంతకు ముందు గుండుపాపల, గుండంపాడు గ్రామాలకు చెందిన శాశ్వత కళ్యాణ పెద్దలచే నిశ్చితార్ధ మండపంలో వేడుకను నిర్వహించారు. కళ్యాణ సమయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ రవి శంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, హనుమంతు



స్వామి వార్లకు ఎదుర్కోళ్ల సేవ

రాయ శర్మలతో పాటు ప్రత్యేక పండితుల వేదమంత్రా లతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పీఠార్చన, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, కన్యాదానం, మహాసంకల్పం, జిలకర్ర బెల్లం, మాంగళ్యదారణ, ముత్యాల తలంబ్రాల వేడుకలను నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

**స్వామి వార్ల గ్రామోత్సవాలు :**

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరా త్రి పర్వదినం సందర్భంగా 4వ రోజున నూతన వధూవరులైన శ్రీ గంగా కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు గురువారం ఉదయం శేష వాహనం, సాయంకాలం పుష్ప పల్లకి సేవలను ఘనంగా నిర్వహించారు. స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక అలంకారాలుచేసి భక్తులకు కన్నుల పండుగగా గ్రామోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

# తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

**:- చోరీకి గురైన రూ.4లక్షల నగదు, 4తులాల బంగారు ఆభరణాలు**





ఇంటి తాలం పగలగొట్టిన దృశ్యం,దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాజీవ్‌నగర్ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో తాళం వేసిన ఇంట్లో రూ.4లక్షల నగదు,4 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే విజయవాడలోని మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా అన్సారీ పని చేస్తున్నాడు. అయితే పనినిమిత్తం ఆయన విజయవాడలో ఉండగా అతని భార్య మంగళవారం రాత్రి ఇంటికి తాళం వేసి తల్లి ఇంటికి వెళ్లడం జరిగింది. బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను కూడా పెకలించి అందులో ఉన్న రూ.4లక్షల నగదును, 4తులాల బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారని గమనించిన ఆమె భర్త అన్సారీకి ఫోన్ చేసి విషయం తెలపడంతో హుటాహుటిన కర్నూలుకు వచ్చిన అన్సారీ స్థానిక 4 వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన సిఐ మధుసూదన్‌గౌడ్, క్రైం పార్టీ పోలీసులు క్లూస్ టీంను పిలిపించి పరిశీలించి చుట్టుపక్కల వారిని, కుటుంబ సభ్యులను విచారించారు. గురువారం అన్సారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు 4వ పట్టణ సిఐ తెలిపారు.

నాటుసారా నిర్మూలనకు

# ప్రభుత్వ కృషి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నాటుసారా నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎక్సైజ్ సిఐ చంద్రహాస్, ఎస్ఐలు దుర్గా నవీన్‌బాబు,రెహనాలు అన్నారు. గురువారం నవోదయ 2.0లో భాగంగా రెండు వేరు వేరు ప్రాంతాల్లో కొంతలపాడు మరియు బుధవార పేటలో నాటుసారా విక్రేతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎవరైనా నాటుసారా అమ్మినా,తయారు చేసినా అట్టివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నాటుసారాను అమ్మినా,తయారు చేసినా తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకు ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు.

# వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఎయిడెడ్ పాఠశాలగా తొలగించడం వల్ల విద్యార్థులకు రావాల్సిన అనేక పథకాలు కోల్పోయారని అన్నారు. వక్ఫ్‌బోర్డుకు సంబంధించి ఆస్తులను అన్యాక్రాంతం కాకుండ పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. అంతేకాకుండ ఉమర్ అరబిక్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టాలని పాఠశాల యాజమాన్యం తమ దృష్టికి తీసుకొచ్చిందని ఆ ప్రతిపాదనను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని అంతేకాకుండ పాఠశాలను ఎయిడెడ్ పాఠశాలగా పునఃరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ తప్పుల వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వక్ఫ్‌బోర్డు ప్రత్యేక దృష్టిని సారించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. విలేకర్ల సమావేశంలో డిఈఓ శ్యామూల్ పాల్,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నిఘానేత్రంలో ఇంటర్ పరీక్షలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిఘానేత్రంలో ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 69పరీక్ష కేంద్రాలలో ఇంటర్ మొదటి,రెండో సంవత్సరం పరీక్షలకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అందులో 7 సమస్యాత్మకమైన పరీక్ష కేంద్రాలుగా గుర్తించడంతో పాటు ప్రతి పరీక్ష హాల్ నందు సిసి కెమెరాల ద్వారా ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా రాష్ట్ర,జిల్లా విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు కొనసాగుతుంది. 1950మంది పరీక్షలకు ఇన్విజిలెటర్లుగా వ్యవహరించనున్నారు. మిగతా 22స్టోరేజ్ పాయింట్లు, 69చీఫ్ సూపరింటెండెంట్లు, 69మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో పాటు 3ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 6 సిటింగ్ స్క్వాడ్‌లు విధులు నిర్వహించనున్నారు. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా మరికొందరు సంబంధిత కళాశాల ద్వారా హాల్‌టికెట్లను అందుకున్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ సెంటర్లకు అనుమతి లేదని ఇప్పటికే స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు.

**నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించం : ఆర్ఐఓ గురువయ్య శెట్టి :** 1వ తేదీ నుండి జిల్లావ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు 1నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని జిల్లా ఇంటర్ బోర్డు అధికారి ఆర్ఐఓ గురువయ్య శెట్టి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని ఆర్ఐఓ కార్యాలయంఓల స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, డిఈసి సభ్యులు నాగభూషణంరెడ్డి,సురేష్ చంద్ర,పద్మావతి, డిస్టిక్ బల్క్ ఇంచార్జ్ రమాదేవిలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరానికి 23,098మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ద్వితీయ సంవత్సర పరీక్షకు 22,227మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఆర్టీసి అధికారులు సమయానికి బస్సులను నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద డిఎంహెచ్ఓ నేతృత్వంలో ప్రత్యేక మెడికల్ స్టాఫ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండ మున్సిపల్ శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. చీఫ్ సూపరింటెండెట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్,ఇన్‌విజిలేటర్‌తో పాటు పరీక్ష కేంద్రంలోకి ఏ ఒక్కరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. పరీక్షకు సంబంధించి తగు జాగ్రత్తలు పాటిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్ణీత సమయంలోగానే పరీక్షా కేంద్రాల వద్దకు పంపేవిధంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 50 లీటర్ల నాటుసారా స్వాధీనం ..ద్విచక్రవాహనం సీజ్

**డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ బి.వరలక్ష్మి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని ప్యాపిలి మండలం, అలేబాద్‌తాండ, వెంగళాంపల్లె గ్రామాలలో గురువారం దాడులు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద 50 లీటర్ల నాటుసారా, 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ బి.వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలోని అలేబాద్‌తాండ గ్రామానికి చెందిన ముదావత్ శంకర్‌నాయక్ అనే వ్యక్తి నుండి 50 లీటర్ల నాటుసారాను, మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామానికి చెందిన బండి తిప్పన్న అనే వ్యక్తి నుండి 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమాకాంతరెడ్డి, గోపాల్‌సింగ్, ఇందుమతి సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ కార్యక్రమాలను వినియోగించుకోండి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** వాటర్ షెడ్ కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలని డ్వామా పిడి వెంకటరమణ అన్నారు. గురువారం మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో వాటర్ షెడ్ పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆరు గ్రామాలలో వాటర్ షెడ్ పనులు జరుగుతున్నాయని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. సోఫిట్‌లు,పొలాల్లో నేటి సమస్యకు భూసారం తగ్గకుండ ఉండేందుకు వాటర్ షెడ్ పనులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపి మాధవిలత, లక్ష్మన్న, ఎంపిడిఓ శ్రీనివాసులు,కోర్స్ డైరెక్టర్ నాగ ఎర్రమళ్ల, పంచాయతీ కార్యదర్శులు,వాటర్ షెడ్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రుణాలు అర్హులకు అందేనా ?

- అరకొరగా యూనిట్లు మంజూరు
- మండలంలో 800 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు
- మా వారి కంటే... మావారికంటూ కూటమి నేతలు అధికారులపై ఒత్తిళ్ళు....
- నిరుద్యోగ యువతీయువకులలో సన్నగిల్లుతున్న ఆశలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** బీసి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరయ్యాయని తెలిసి నిరుద్యోగ యువతీ యువకులు సంతోషం వ్యక్తం చేసి వందల రూపాయలు ఖర్చుపెట్టి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. అయితే బీసి రుణాలు అర్హులకు అందేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బీసి కార్పోరేషన్ నుంచి అరకొరగా యూనిట్లు మంజూరైన దరఖాస్తులు మాత్రం 800లకు పైగా నమోదు అయ్యాయని మండల ప్రజాపరిషత్ అధికారులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ నందు దరఖాస్తులు చేసుకున్న యువతీయువకులు అధికారులను కలిస్తే అధికార పార్టీ నాయకులను కలవాలంటూ మండల స్థాయి అధికారులు దరఖాస్తుదారులకు సమాధానం చెప్పడం దారుణమనే చెప్పాలి. దీంతో చాలామంది నిరుద్యోగ యువతీయువకులు రుణాలు ఇప్పించాలని స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆయా బ్యాంక్‌లకు మంజూరైన యూనిట్ల సమాచారం తెలుసుకున్న రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని మా వారికి రుణాలు ఇవ్వాలంటూ రాజకీయ జోక్యం పెరగడంతో అన్ని అర్హత ఉన్న యువతీయు వకులు ఆశలు వదులుకునే పరిస్థితి మండలంలో నెలకొంది. దీంతో మండల ప్రజలు అర్హులకు ఒక్క యూనిట్ కూడా మంజూరయ్యే పరిస్థితి లేదంటూ బహిరంగం గానే చర్చించుకోవడం ప్రారంభించారు. మండలానికి నామమాత్రంగా యూ నిట్లు కేటాయించడంపై నిరుద్యోగ యువత, ఆశావాహులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క యూనిట్ విలువ రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు ఉంటాయని, ఈ రుణాలను దక్కించుకోవడానికి అధికార పార్టీ నాయకుల చుట్టూ దరఖాస్తుదారులు తిరగడం పరిపాటిగా మారిపోయింది. దీంతో రాజకీయ పలుకుబడితో అధికారులపై ఒత్తిళ్ళు తీసుకువచ్చి టిడిపి కార్యకర్తలకే సబ్సిడి రుణాలు మంజూరు చేయిస్తు న్నా రన్న సమాచారం రహస్యంగా బహిర్గ తం కావడం తో అర్హులైన వారు నిరాశకు గురౌతు న్నారు. ఉన్నత చదువులు చదివి ఖాళీగా ఉన్న యువతకు ప్రాముఖ్యత ఇచ్చి స్వ యం ఉపాధి పొందే లా అధికా రులు చర్యలు తీసుకో వాలని ప్ర జలు, యువత కోరుతుంది.



వివరణ ఇస్తున్న ఎంపిడిఓ సుహాసినమ్మ

**ఎంపిడి ఓ వివరణ :** సబ్సిడి రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈనెల 25వ తేదిన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వెరిఫికేషన్ పూర్తి చేశామని ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలిన అనంతరం అర్హులైన లబ్దిదారులను బ్యాంకర్లు గుర్తించి ఎంపిక చేసుకుంటారని ఆమె తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏ కమిటీలు లేవని, అర్హతలు ఉన్న వారికే సబ్సిడి రుణాలు మంజూరు చేస్తామన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం ప్రవేశపెట్టాలి



సభ్యత్వాలను న్యాయవాదులకు అందిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** న్యాయవాదులకు రక్షణ చట్టం ప్రవేశపెట్టాలని భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.శివరామకృష్ణలు అన్నారు. పట్టణంలోని భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ నూతన సభ్యత్వ కార్యక్రమాన్ని గురువారం డోన్ పట్టణంలోని కోర్టు ఆవరణం నందు భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.శివరామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టిఈ.వేణుగోపాల్‌గౌడ్, గుండాల శ్యాంసుందర్‌లకు సభ్యత్వ నమోదు ఇవ్వడం జరిగింది. అనంతరం న్యాయవాదులను ఉద్దేశించి రాగుల రాముడు, ఎన్.కృష్ణయ్య, పి.శివరామకృష్ణలు మాట్లాడుతూ ఆర్.కృష్ణఅయ్యర్, ఎన్.భగవతి, ఏ.దేశాయ్, ఓ.చిన్నప్పరెడ్డి, ఎస్.వెంకటరామయ్య, పి.ధాకూర్, రాజేంద్రసచ్చర్, సి.పద్మనాభరెడ్డిలు ప్రారంభించి చాలా మంది జూనియర్లకు పని కల్పించి కోర్టులో కేసులు విచారణ క్రమంలో ఎలా క్రాస్ చేయాలని నేర్పించేవారని, తమ దగ్గరకొచ్చి కేసులు ఇచ్చినటువంటి ముద్దాయిలను కక్షదారులను ఎలా కాపాడుకోవాలని, అదేవిధంగా పేద ప్రజల కోసం పనిచేయాలని, సమాజం ప్రమాదంలో ఉన్నప్పుడు సమాజం కోసం ముందుండి ఉద్యమాలకు రూపకల్పన చేసి ఉద్యమాలను నడిపించాల్సిన బాధ్యత ప్రతి న్యాయవాధిపై ఉంటుందని మన బాధ్యతలను గుర్తు చేసినటువంటి మహానుభావులన్నారు. కావున ప్రభుత్వాలు కూడా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టి, న్యాయవాదులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జే.శ్రీనివాసులు, కురిమెట్ల నారాయణ, నల్లమేకల మద్దయ్య, ఎస్.శ్రీరాములు, బొంకూరి రవికుమార్, జబ్బిఉల్లా మహమ్మద్‌రఫీ, జె.రవిమోహన్, పి.ఓబయ్య, బి.సుగాలి తదితరులు పాల్గొన్నారు.

## బోడబండ నందు అన్నదాన కార్యక్రమం



**తుగ్గలి, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బోడు బండ తిమ్మగురుడు పకీరప్ప ఆలయం వద్ద మదనంతపురం గ్రామానికి చెందిన హైదరాబాద్ పసుల శ్రీరాములు,పసుల ఈశ్వరమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పకీరప్ప స్వామి ఆజ్ఞతో తాము గత 20ఏళ్ల నుండి ఇక్కడ అన్నదానం చేస్తున్నామన్నారు. అలాగే దిగువ చింతల కొండ గ్రామ శివారులో వెలసిన శివాలయం నందు మహా శివరాత్రి జాగరణని అనంతరం శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ అనంతరం శ్రీశైలం నుండి తిరుగు ప్రయాణంలో వస్తున్న వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని డిసి కొండ గ్రామానికి చెందిన చాకలి వెంకటరాముడు కుమారుడు శ్రీనివాసులు ఏర్పాటు చేశారు. అలాగే చెన్నంపల్లి శివాలయం వద్ద కందుల వ్యాపారి దస్తగిరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలలో డీసి కొండ మరియు చుట్టుపక్కల గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం : ఆదిమూలపు సతీష్

**కర్నూలు రూరల్, మేజర్ న్యూస్ :** వైసిపి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని కోడుమూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ అన్నారు. గురువారం కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండల పరిధిలోని గొందిపర్ల గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్ అంజనమ్మ అనారోగ్యానికి గురై కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎంపిటిసి గోపాల్ ద్వారా సమాచారం రావడంతో ఆదిమూలపు సతీష్ ఆసుపత్రికి వెళ్లి వార్డుమెంర్ అంజనమ్మను పరామర్శించారు. నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.



అంజనమ్మను పరామర్శిస్తున్న ఆదిమూలపు సతీష్

## ఉపాధి పనిలో భాగస్వామ్యం కల్పించండి



ఎంపిడిఓ దస్తగిరికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** కూలి పనులతో జీవనం సాగించే తమకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని పార్నపల్లి గ్రామానికి చెందిన ప్రజలు కోరారు. గురువారం మండల ఎంపీడీవో దస్తగిరి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్నపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లాలని ఆరు గ్రూ పులు సిద్ధంగా ఉన్నారని కానీ అధికారులు పని కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని తెలిపారు.ఉపాధి పనులకు సంబంధించి మేటిలను నియమించకుండా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం లో అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గ్రూపు లాలోని సభ్యులు మేటీలను నియమించుకోవాలని చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో రాముడు,సావిత్రి,మధు,రాజేశ్వరి,ఓబులేసు,శ్రీనివాసులు అన్నారు.

## శాంతిరాంలో సాధనలను, సాధికారతపై అవగాహన సదస్సు



చిత్రకళలో సాధన చేస్తున్న విద్యార్థినులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరాం కళాశాలలో మహిళల సామర్థ్యం, సాధనలు, సాధికారతను ప్రదర్శించే ఆర్ట్ అనే అంశంపై అవగాహన పెంచేందుకు మహిళల అభివృద్ధి విభాగం కో ఆర్డినేటర్ నాగమణి ఆధ్వర్యంలో పోటీని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఈఈఈ, డబ్ల్యుఐఈ బ్రాంచ్ తరపున నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినులు తమ ప్రతిభను చాటుతూ చిత్రాలను చిత్రించారు. దీనివల్ల మహిళా సాధికారత మరింత పెరుగుతుందన్నారు.

## మౌజన్లు, ఇమాములకు ఆరునెలల గౌరవ వేతనం



రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇమాములు, మౌజాన్లకు ఆరునెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది ఇమాములు, 5వేలు గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈనెల 18వ తేదీన ప్రభుత్వం రూ.45కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 6నెలలకు సంబంధించిన గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ పూర్తయినట్లు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ వేతనాన్ని ఇమాములు, మౌజాన్లకు చెల్లించడంతో రంజాన్ మాసంకు ముందుకు చంద్రన్న కానుక అందిందన్న ఆనందంలో వారు ఉన్నారన్నారు. వారందరి తరపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాటుసారా తాగితే అనారోగ్యం పాలవుతారు...



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర, జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ అధికా రుల ఆదేశాల మేరకు హొలగుంద మండలంలో నెరణికి తాండా,కొత్తపేట తదితర గ్రామాల్లో నవోదయం2.0 కార్యక్రమం లో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజలకు నాటుసారా తయారీ దాన్ని తాగడం వల్ల వచ్చే అనర్థా లను ప్రజలకు సిఐ లలితాదేవి, ఎస్సై నవీన్ కుమార్ లు వివరించారు. అలాగే కొత్తపేట కొండల్లో దాడులు చేసి 200 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేశారు. అలాగే విరుపాపురం గ్రామంలో దాడులు నిర్వహించి ఒక వ్యక్తి వద్ద 58 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది మాలవ్య, విజయ్,సోమేష్ లు పాల్గొన్నారు.

## పోసానిని అరెస్టు చేయడం దారుణం..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని అందులో భాగంగా మొన్న వంశీ,నేడు పోసాని కృష్ణ మురళి అరెస్టు లను చూస్తే తెలుస్తుందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు.గురువారం వారి నివాసంలో మాట్లాడుతూ పోసాని ని ఏ కేసుపై అరెస్టు చేశారో చెప్పకుండా ఏపీ పోలీసులు అరెస్టు చేయడం దారుణమని ఆయన ఆరోగ్యం బాగా లేకున్నా అరెస్టు చేశారని అ న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులను బెదిరించడానికి ప్రయత్నాలు చేస్తుందని అందుకే రోజుకొక వైసిపి నాయకుడిని అరెస్టు చేస్తున్నారని అన్నారు. మొన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ను అరెస్టు చేయడం చూస్తే టీడీపి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలను పక్కనపెట్టి వైసీపీ నాయకులపై కక్ష్య సాధింపు చర్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు జడ్పిటిసి కిట్టు,నాగప్ప,మల్లికార్జునలు పాల్గొన్నారు.

సూర్య



# భోళా శంకరా.. శ్రీ రామలింగేశ్వరా

- హరహర ధ్వనులతో పావనమైన తుంగభద్రమ్మ
- వైభవంగా మహారథోత్సవం
- రథాంగయాగంలో ఎమ్మెల్యే బివి





**నందవరం (ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి)** శ్రీ రామలింగేశ్వరా.. భోళా శంకరా అంటూ హరహర ధ్వనులతో తుంగభద్రమ్మ పులకించిన వేళ .. మహాశివరాత్రి పర్వదినాన గంగా జటుడు అయిన కైలాస నాథుని నామస్మరణతో గురజాల ప్రకృతి అందాల మద్య మహారథోత్సవం గురువారవ వైభవంగా జరిగింది.. ఉదయం నుండి ఆలయంలో దర్శనం అందిస్తున్న ప్చలింగాల దర్శన బాగ్యం , విశిష్ట పూజలు అందుకున్న శివయ్య పార్వతీ సమేతంగా ఉత్సవమూర్తిగా పల్లకిలో రథాంగ యాగంలో ఆశీనులయ్యారు. ఉత్సమూర్తులకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి , మాజీ అయల దర్మకర్తలు, అర్చకులు రఘునందన ఆచార్యుల వేదమంత్రోచ్చారణమద్య రథాంగ యాగం చేపట్టారు. భక్తులు శివనామస్మరణతో పావన తుంగభద్ర తీరం అయిన గురజాల రామ లింగేశ్వర ఆలయం పులకించింది.. మహాశివరాత్రి వేడుకల్లో బాగంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను మహారథంపై ఆశీనులు చేసి గ్రామవీదుల్లో భక్తులకు దర్శనం అందించారు. శివ.. శివ.. శంభో శంకరా అంటూ అశేషంగా తరలివచ్చిన భక్తుల మద్యన స్వాముల వారి రథోత్సవం వైభవంగా జరిగింది.. ముందుగా ఆలయంలో ఆలయ పూజారి హంపిస్వామి.. సాయంత్రం వరకు ఆయలంలో పూజలు చేపట్టారు. రథాంగ యాంగం అనంతరం కవితానల్లారెడ్డి ఇంటినుండి కుంబం తరలి రాగానే మహారథంపై ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేశారు. రథం ముందు నందికోళ్లు, మంగళవాయిద్యాలతో మహారథం రథం మండపం వరకు చేరుకుని అక్కడి నుండి ఆలయ ప్రాంగణం వరకు మహారథం తిరిగి తీసుకొచ్చారు. అంత వరకు భక్తుల హరహర ద్వనులతో స్వాములవారు ఊరేగింపుతో గురజాల పులకించిపోయ్యారు.. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహన అధికారి రాంప్రసాద్ దేవాదాయశాఖ అధికారులు ఆచారి, తాశీల్దారు శ్రీనివాసులు, సిఐ మదుసుదన్‌రావు, ఎస్ఐ వి శ్రీనివాసులు,టిడిపి నాయకులు గురురాజదేశాయి, మాచాపురం మాజీ సర్పంచ్ కాశీంవలి, కర్నూలు మాజీమార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, గురజాల రాజేష్‌రెడ్డి. శివారెడ్డి, రాయచోటి రామకృష్ణారెడ్డి , దర్మాపురం గోపాల్, నాగలదిన్నె డాక్టర్ ఈరన్న, రంగయ్య శెట్టి , కరణం సుదీర్, బలిజకిషోర్‌సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి వైకాపా నాయకులు గురజాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శునకాల బెడద నియంత్రణకు చర్యలు

**– శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించిన కమీషనర్ రవీంద్రబాబు**



శునకాల శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శిస్తున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో శునకాల బెడద నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమీషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన గార్గేయపురం డంప్ యార్డులోని శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద నియంత్రణకు సంబంధించి వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను తిరిగి పునఃప్రారంభించినట్లు వెల్లడించారు. ఏజెన్సీకి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికేట్ లేనందున గత ఏడాది ఆగస్టు 8న శస్త్ర చికిత్సలు నిలిచిపోయాయని తిరిగి ప్రారంభించేందుకు అనుమతుల కోసం ఇటీవల భారత జంతుల సంక్షేమ మండలికి దరఖాస్తు చేసుకున్నామన్నారు. మండలి సభ్యురాలు గత నెల 8న శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలిం చారని, ఇటీవల అనుమతులు మంజూరు చేశారన్నారు. దీంతో శునకాలకు శస్త్ర చికిత్సలను పునఃప్రారంభించడం జరిగిందని,ఒక్కొక్క శునక శస్త్ర చికిత్సకు రూ.1500లు ఏజెన్సీకి నగరపాలక సంస్థ వెచ్చిస్తుందన్నారు. నగరంలో దాదాపు 15వేల శునకాలు ఉండొచ్చని గతంలో 10054శునకాలకు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**– కారు సీజ్ – ఒకరు అరెస్టు**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను గురువారం స్వాధీనం చేసుకున్న సంఘటన చేసుకొంది. సిఐ రామాంజులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శేక్షావలి, ప్యాలకుర్తి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ ఇద్దరు కలిసి కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యంను స్వాధీనం చేసుకు న్నారు. కర్ణాటక మద్యంను రాయచూరు జిల్లా గిలేక సూగూరు క్యాం పు నుంచి అక్రమంగా తరలిస్తుండగా, మంత్రాల యం పోలీసులకు సమాచారం రావడంతో తనిఖీల్లోభాగంగా, దాడులు నిర్వహించారు. కారులో నుంచి విజయ కుమార్ గౌడ్ పరారయ్యారు. శేక్షావలిని అదుపులో తీసుకొని కారును సీజ్ చేసి మద్యంను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు రూ.2లక్షల 50వేలు విలువ ఉంటుందన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రమణ, సోము, జమీల్ బాష, విజయ్ కమార్‌లు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తంగడంచ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృష్ణా రెడ్డి వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్‌ల ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ పొలం పిచికారి చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను, ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. దీని వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు, సబ్సిడిలకు అర్హులవుతారని తెలిపారు. రబీ ఈ–క్రాప్ బుకింగ్, ఈకెవైసి మార్చి 3వ తేదీలోపు చేయించుకోవాలని తెలిపారు. ఏఈఓ శేఖర్, విఏఏ వెంకటేష్, ఎంపీఈఓ మౌనిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీ పార్వతీ,పరమేశ్వరులకు కళ్యాణోత్సవం



శ్రీ పార్వతీ పరమేశ్వరులను కళ్యాణోత్సవానికి తీసుకొస్తున్న భక్తులు

**తుగ్గలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలోని శివాలయంలో గురువారం శ్రీ పార్వతి, పరమేశ్వర స్వాములకు కళ్యాణోత్సవంను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలంతా కళ్యాణోత్సవమునకు హాజరై స్వాముల వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 5గంటలకు గ్రామప్రజల ఆద్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల వ్యాపారి దస్తగిరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రథాన్ని నిర్మించిన దాత లక్ష్మీ సప్లయర్స్ అధినేత, నీటి సంఘం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నిర్వాహకులు డీలర్ శ్రీనివాసులు,మస్తాన్ వలి, శవాసప్ప, గుర్రప్ప,బోయ రామాంజనేయులు,చెన్నకేశవులు, రామయ్య,సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, టిడిపి నాయకులు మాభాష, రాజేంద్రగౌడ్,లక్ష్మీ నారాయణ చౌదరి, అక్బర్ భాషా,సంజీవ చౌదరి,కోటేష్ గౌడ్, వైసిపి నాయకులు వెంకట్రాంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాళ్లు కొట్టించే సుంకన్న, రంజాన్,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఉమామహేశ్వరుల కళ్యాణం

**– భారీగా తరలి వచ్చిన భక్తులు– అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**బనగానపల్లెరూరల్,న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున 4గంటలకు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లింగోద్భావ ప్రత్యేక పూజల్లో కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణంలో ఉమామహేశ్వరమ్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈ.వొ చంద్రుడు పర్యవేక్షణలో ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు వేద పండితుల మంత్రోచ్చర నడుమ తీసుకువచ్చి కళ్యాణ వేదికపై వారి కళ్యాణాన్ని అశేష భక్త జన సమూహం నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బనగానపల్లె సి.ఐ ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పలు అన్నదాన సత్రాలు భక్తులకు ఉచిత అన్నదానాన్ని అందజేశాయి.

## ఎమ్మెల్యేల కోటాలో బెస్తలకు ఎమ్మెల్సీ కేటాయించాలి

**– బెస్త సంఘం రాష్ట్ర కో..కన్వీనర్ పిటి.సాయి ప్రదీప్**



మాట్లాడుతున్న పిటి సాయి ప్రదీప్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిథి :** ఎమ్మెల్యేల కోటాలో బెస్తలకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని బెస్త సంఘం రాష్ట్ర కోకన్వినర్ పిటి సాయి ప్రదీప్ అన్నారు. గురువారం నగరంలోని స్థానిక బిర్లా కాంపౌండ్ నందు బెస్త సంఘం ఆద్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్తలకు ఇంతవరకు రాజ్యసభ కానీ పార్లమెంట్ కానీ ఎమ్మెల్యేలుగా కానీ ఎమ్మెల్సీలుగా కానీ ఇంతవరకు చట్టసభల్లో అడుగు పెట్టలేదన్నారు. అలాగే రాష్ట్ర చైర్మన్లు,రాష్ట్ర స్థాయి డైరెక్టర్ల పోస్టులలో అవకాశం కల్పించలేదన్నారు. రాష్ట్ర బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెస్తలంతా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోటా కింద ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో ఒకటి బెస్తలకు కేటాయించి సామాజిక న్యాయానికి పెద్దపీఠ వేస్తారని ఆశిస్తున్నామన్నారు. బెస్తలకు అవకాశం ఇవ్వడం వల్ల ఎంబిసి కులాలకు కూడా అవకాశం కల్పించినట్లు ఉంటుందని (మత్స్యకారుల)కు న్యాయం చేసిన వారవుతారన్నారు. కావున ఎమ్మెల్సీ సీటు కేటాయించి బెస్తలకు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం నాయకులు రాయలసీమ ఇంచార్జ్ మిడుతూరి శ్రీనివాసులు,బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్,నాయకులు పాల్గొన్నారు.

## అవదూత తిమ్మప్పతాత రథోత్సవం



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో అవదూత శ్రీ తిమ్మప్పతాత రథోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా తిమ్మప్ప తాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి చిత్రపటాన్ని అశేష జనుల మధ్య మంగళవాయిద్యాలతో ఊరేగింపు నిర్వహిం చారు. జెడ్పిటీసీ గోవిందమ్మ, సర్పంచు మేకల సుజాత, ఎంపిటీసీలు నరసమ్మ, లక్ష్మీ, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రపర్వం బుగ్గ రామేశ్వరుడి కళ్యాణం

- కాల్వబుగ్గలో శివరాత్రి జాగరణకు పెద్ద ఎత్తున భక్తులు
- అలరించిన వినోద కాలక్షేపం
- హోరాహోరీగా వృషభాలకు బండలాగుడు పోటీలు



స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



నృత్యం చేస్తున్న దృశ్యం



కాల్వబుగ్గలో జనం

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని కాల్వబుగ్గ దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున బుగ్గ రామేశ్వరుడికి కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ గర్భగుడిలో నూతన పట్టు వస్త్రాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేశారు. అక్కడి నుంచి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ కట్ట వరకు పల్లకిలో ఆసీనులను చేసి భాజా భజంత్రీలతో తీసుకెళ్లారు. కళ్యాణ కట్టపై అధిష్టించిన స్వామి అమ్మవార్లకు వేదపండితులు వేద మంత్రోచ్చరణలతో శాస్త్రవేత్తంగా కళ్యాణం జరిపించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు గంట సేపు జరిగిన కళ్యాణం వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మద్దిలేటి, ఉత్సవ కమిటీ చైర్మన్ కాటినేని నారాయణ దంపతులు శాశ్వత కళ్యాణ దాతలు కళ్యాణ పెద్దలుగా వ్యవహరించారు.

**అలరించిన సాంస్కృతిక విబావరి :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన సినీ సంగీత విభావరిని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి దంపతులు,యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ దంపతులు ప్రారంభించారు. ప్రభుత్వ శారద సంగీత నృత్య కళాశాల విద్యార్థులు కూచిపూడి,శివ పార్వతుల నృత్య ప్రదర్శన,సింగర్ మధుప్రియ,ఎస్ మహమ్మద్ మియా,నంది అవార్డు గ్రహీత గజల్ గాయకుడు పాటలు,గాజువాక కండెక్టర్ పొట్టి రమేష్ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం కొద్దిసేపు ప్రేక్షకుల మధ్య కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## హోరాహోరీగా వృషభాలకు పోటీలు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో వృషభాలకు నిర్వహించిన బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి సందర్బంగా రైతు సంఘం ఆద్వర్యంలో న్యూ కేటగిరి విభాగం వృషబాలకు నిర్వహించిన రాతిదూలం పోటీల్లో 9జతల వృషభాలు పాల్గొన్నాయని తెలిపారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో గుంటూరు ఆంజనేయస్వామి ఆశీస్సులతో జూటూరు రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం డి రంగాపురం, బిస్మిల్లా ఆశీస్సులతో హేక్ హైమున్న నంద్యాల జిల్లా డోన్ మండలం మల్యాల గ్రామం 3398అడుగుల దూరాన్ని లాగి మొదటి విజేతగా నిలిచి రూ.60వేల బహుమతిని గెలుచుకున్నాయి. కడప జిల్లాకు చెందిన నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి వృషభాలు రెండో స్థానంలో నిలిచి రూ.40వేలు, గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సెనగపల్లి గ్రామానికి చెందిన ఈ చక్రవర్తి గౌడ్ వృషభాలు మూడో స్థానంలో నిలిచి రూ.30వేలు గెలుచుకు న్నాయి. నాలుగో స్థానానికి రూ.20వేలు, ఐదో స్థానానికి రూ.10వేలు,ఆరో స్థానానికి రూ.8వేలు నిర్వాహకులు అందచేశారు.

## వైభవంగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



చనుగొండ్లలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి, చనుగొండ్ల లోని నాగ లింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్ర మాన్ని గురువారం భక్తులు వైభవంగా నిర్వహించారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పుర ష్కరించుకొని చనుగొండ్ల, గూడూరు పట్టణంలో రథోత్సవ కార్యక్రమాన్ని ఆయా దేవాలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి పలు గ్రామాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు తరలివచ్చి తిలకించారు. ఆయా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలను కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవానికి ముందుగా చిన్నారుల కోలాటం, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గూడూరు, చనుగొండ్ల గ్రామాల్లో చేపట్టిన రథోత్సవం కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా జరుపుకున్నారు.

## వైభవంగా మహా శివరాత్రి వేడుకలు





**ఆస్పరి, మేజర్ న్యూస్:** మండలంలో మహాశివరాత్రి వేడుకలు బుధ, గురువారాల్లో వైభవంగా నిర్వహించారు. మండలంలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. బిణిగేర గ్రామంలో కొండపై వెలసిన పంచలింగేశ్వర ఆలయంలో, ఆస్పరి పక్కీరప్పతాత ఆలయంలో శ్రీశై తరహాలో పూజలు నిర్వహించారు. సాయంత్రం పక్కీరప్ప తాత కుంబాభిషేకం రథోత్సవం వేడుకలను కన్నుల పండుగ గల జరుపుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.

## ఘనంగా దుర్గా భోగేశ్వర స్వామివారి కళ్యాణం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీ దుర్గా భోగేశ్వరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**గడివేముల మేజర్ న్యూస్:** దక్షిణ కాశిగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని ఆలయ అధికారి రామానుజన్, ఫెస్టివల్ కమిటీ సభ్యులు కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, భాజా భజంత్రీల మధ్య స్వామివారి కల్యాణాన్ని అర్చకులు శ్యామసుందర్ శర్మ, గిరిధర్ శర్మ కనుల పండుగగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. కళ్యాణమునకు సూరా వెంకట దంపతులు స్వామివారి తరపున, కంది శ్రీనివాసుల దంపతులు మరియు రోడ్డ నాగేష్ దంపతులు అమ్మవారి తరపున కల్యాణంలో పాల్గొన్నారు.కళ్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. **శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే :** శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, టిడిపి యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అనసూయమ్మ ,శ్రీ దుర్గ భోగేశ్వర స్వామి దేవస్థానం నందు శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ అధికారి రామానుజన్, పురోహితులు శ్యామసుందర్ శర్మ, గిరిధర్ శర్మ, సిబ్బంది రమణ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ని యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డిని పూర్ణకుంభముతో స్వాగతం పలికి పూజానంతరం పూలమాలతో, శాలువాలతో సత్కరించి జ్ఞాపిక ఫోటోను అందించారు. అనంతరం ఆర్యవైశ్య మరియు వీరశైవ అన్నదాన సత్రం నందు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఫెస్టివల్ కమిటీ సభ్యులు కంది శ్రీనివాసులు, బుగ్గారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, అనసూయమ్మ, హైమావతమ్మ, సుభద్రమ్మ, లక్ష్మీదేవి, ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంతో కళకళలాడిన మహానంది క్షేత్రం



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రం మహాశివరాత్రి భక్తులతో కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. క్షేత్ర పరిసర ప్రాంతాల్లో ఎటుచూసినా భక్తజనులతో నిండిపోయింది. బుధవారం ఉదయం నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ గురువారం సాయంకాలం వరకు నిర్విరామంగా కొనసాగింది. క్షేత్రంలో క్యూలైన్‌లు భక్తులతో కలకలలాడాయి. ఆలయంలో ఈఓ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకున్నారు.

**ఆదుకున్న అన్నదానాలు :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుల సంఘాల వారు అన్నదానాలు ఏర్పాటు చేసి మహాశివరాత్రి భక్తులకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే కొందరు దాతలు క్షేత్ర పరిసర ప్రాంతాల్లో త్రాగునీరు, మజ్జిగ ఉచితంగా అందజేశారు.

**వైద్య శిబిరాలు :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. గాజులపల్లి, తిమ్మాపురం ఆరోగ్య కేంద్రాల పరిధిలో డా.భగవాన్‌దాస్, డా.కార్తికేయలతో పాటు ఎంపీహెచ్‌ఈఓ డా.హుస్సేన్ రెడ్డి తమ సిబ్బందితో ఆలయంలోని పుష్కరిణి వద్ద, వినాయక నంది ఆలయం వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఆర్ఎంపీ వైద్యుల బృందం గరుడ నందీశ్వర స్వామి ఆలయం వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. నంద్యాల ఉదయానంద ఆసుపత్రి వారు క్యాన్సర్ స్క్రీనింగ్



టెస్ట్‌లను ఉచితంగా నిర్వహించారు. జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఆలయం ముందు భాగంలో వైద్య బృందంచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం - మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. గురువారం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను




అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నీంటిని ఆయా శాఖల అధికారు లకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.

# ఇష్టంతో కష్టపడి చదవాలి



కేజీబీవీ పాఠశాలలో సరస్వతి పూజ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఇష్టంతో కష్టపడి చదివితే తప్పక ఫలితం ఉంటుందని కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్, విద్యావతి అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యా యులు భక్తితో సరస్వతి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ లిం గన్న ముఖ్యఅథిదిగా హాజరయ్యారు. పూజ అనంతరం విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే పదవ తరగతి చదువే జీవి తంలో ప్రథమ పునాధిఅని వారు విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించండి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** పెండింగ్ డిఏలు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు గోకారి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె. జనార్ధన్‌లు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. కావున వెంటనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ డిఏలు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ప్రతి పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరగడం వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ ఆర్థికంగా నష్టపోతున్నారని, పెరుగుతున్న ధరలకనుగుణంగా డిఏలు పెంచకపోవడం వలన పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న డిఏలు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉధ్యమ కార్యచరణ చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్మరంలో ఎస్టీయు నాయకులు షణ్ముర్తి, షఫీ, కె. నారాయణ, వెంకటేశ్వర్లు, సుంకన్న, రామ్మోహన్‌రెడ్డి, వీరచంద్ర యాదవ్, రమేష్ నాయుడు, నాగేంద్రప్ప, మహాదేవప్ప, సుంకన్న, నారాయణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వగరూరు చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

**– అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న దోపిడీదారులు**

**– పంచాయతీ ఆదాయానికి గండి... – పట్టించుకోని అధికారులు**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని గురురాఘవేంద్ర చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఏలాంటి అనుమతి లేకుండా సుమారు 20 ట్రాక్టర్లతో జెసిబి సహాయంతో మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. ఒక ట్రాక్టర్‌కు రూ. 1,000లు నుంచి రూ. 1500/– ల వరకు అమ్మకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండడంతో ఆదాయానికి గండి కొడుతున్నారు. సుమారు రోజుకు 300మీటర్ల వరకు ఏలాంటి తవ్వకాలు జరపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ తుంగలో తొక్కి సంపాదించుకునేందుకు ఏం జరిగిన తమకేమని వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో చెరువులోని మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువు ద్వారా సుమారు 2,200 ఎకరాలు సాగవుతోంది. తవ్వకాలు జరపడం వలన చెరువుకు గండ్లు పడితే రైతులకు నష్ట ం జరుగుతుందని గ్రామస్థులు, రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తవ్వకాలను నిలిపేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అహోబిలం చేరుకున్న పారువేట ఉత్సవ పల్లకీ

**ఉత్సవమూర్తులకు వైభవంగా సంప్రోక్షణ**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి పారువేట ఉత్సవ పల్లకి గురువారం తెల్లవారుజామున అహోబిల క్షేత్రం చేరుకుంది. అహోబిలం చేరుకోగానే విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం తెలుపుపై ఆసీనులైన అహోబిలేశ్వరులకు విద్యుత్ ఏ డి ఈ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవపల్లకి అహోబిల ఆలయం చేరుకోగానే ఆలయ ప్రధాన అర్చకులు,పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయం చేరుకుంది. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను ఆలయంలో వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులను అభిషేకించి స్వామివారి ఎదుట సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ప్రారంభమైన ఈ పారువేట ఉత్సవ శ్రీ జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాములు మూడు మండలాల్లో 45 రోజుల పాటు 33 గ్రామాలలో పర్యటించి గ్రామాల నుండి భక్తులు మార్చి నెలలో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు స్వయంగా ఆహ్వానించి తిరిగి మంగళవారం తెల్లవారుజామున అహోబిల క్షేత్రం చేరుకున్నారు. ఉత్సవాలలో గ్రామాల్లో పర్యటించిన స్వామివారు సేదతీరేందుకు అభిషేకం చేశామన్నారు. సాయంత్రం ఉత్సవమూర్తి నరసింహస్వామి ఎగువ అహోబిల క్షేత్రం చేరుకున్నారు.

**అల్పాహార వితరణ :** రుద్రవరం నుండి అహోబిలం చేరుకున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పూజలు నిర్వహించారు. శ్రీ రంగారావు గోష్టి ఆధ్వర్యంలో వచ్చిన దర్శనానికి భక్తులకు, బోయిలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

## ఘనంగా తిమ్మగురుడు,పకీరప్ప స్వాముల రథోత్సవ వేడుకలు

**తుగ్గలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామ సమీపంలోని బోడబండ అడవులలో గురువారం తిమ్మగురుడు,పకీరప్ప స్వాముల రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా తిమ్మగురుడు,పకీరప్ప స్వామి ఆలయాల్లో వేలాది మంది భక్తులు స్వాములను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మొదట తిమ్మగురుడు స్వామి ఆలయం వద్ద సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,ఆలయ ధర్మకర్త సుదర్శన్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు అశోకరెడ్డి,సురేంద్రనాథ్‌రెడ్డి,ప్రధాన అర్చకులు కృష్ణయ్య ఆచారిల ఆద్వర్యంలో తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తర్వాత పైభాగంలోనే పకీరప్ప స్వామి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త అప్పా వేణు,ఆలయ నిర్వాహకులు అప్పా వెంకటేశ్వర్లు(పోస్ట్ మాస్టర్),అప్పా జగన్, అప్పా సోదరులు,మదనంతపురం పసుల శ్రీరాములు తదితరుల ఆద్వర్యంలో పకీరప్ప స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు రథోత్సవ



పకీరప్ప స్వామి రథోత్సవ వేడుకలు

వేడుకల్లో పాల్గొని స్వాముల వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మదనంతపురం గ్రామానికి చెందిన పసుల శ్రీరాములు అన్నదాన కార్యక్రమాన్ని 20వ సారి నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ పులిశేఖర్,ఎస్ఐ రాజశేఖర్‌ల ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## లక్కసాగరంలో వైభవంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి కళ్యాణం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని లక్కసాగరంలో గురువారం శ్రీ ఉమా మహేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ఆది దంపతులు శ్రీ ఉమా మహేశ్వరులు వధూవరులై కొలువు దీరగా డిసిఎంఎస్ మాజీ ఛైర్మెన్ ,ఆలయ ధర్మకర్త నాయకులు లక్కసాగరం పి.లక్ష్మీరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తలంబ్రాలు అందజేశారు. మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య వేదపండితుల మంత్రోఛ్ఛారణతో శ్రీ ఉమా మహేశ్వర కళ్యాణం కడు రమణీయంగా నిర్వహించారు. భక్తాదులు కళ్యాణాన్ని తిలకించి పరవశించారు. ఆశీస్సులు అంతుకొని తన్మయంతో ప్రజలు ,స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ స్వామి వారికి నిర్వహించిన ప్రభోత్సవంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.రామకృష్ణారెడ్డి ఇంకా పలువురు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్న ఆర్‌ఆండ్‌బి రోడ్డు మరమ్మత్తు పనులు..?

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలను,పట్టణాలను కలుపుతూ ఆర్‌అండ్ బి అధికారులు వేసిన రోడ్డు మరమత్తు పనులు మసిపూసి మారెడు కాయ చేసినట్లుగా కాంట్రాక్టర్లుకు మాత్రం కాసులు మాత్రం కురిపిస్తున్నాయి. ఆలూరు నుండి పెద్దహోతూరు గ్రామాల మధ్య 20లక్షల రూపాయలు నిధులు మంజూరు అవ్వగా ఒకవైపు మరమత్తు పనులు చేసి మరో వైపు వేయకుండా మళ్లీ మరమత్తు పనులు వచ్చేలా కాంట్రాక్టర్లకు లాభం చేకూరేలా మరమత్తు పనులు చేపట్టారు. అలాగే ఆలూరు నుండి ఆస్పరి వరకు వయా మొలగవల్లి, జొహారాపురం మీదుగా 10లక్షల రూపాయలు నిధులు మంజూరవ్వగా ఆ రోడ్డులో కూడా కాంట్రాక్టర్ కొన్నిచోట్ల తారు చల్లి మరమత్తులు చేసినట్లు చూపించారు. రెండు గుంతలు ఉన్నా ఒకటి పూర్తిచేసి మరొకటి అలానే ఉంచారు. ఒక ఆలూరు,పెద్దహోతూరు రోడ్డుపై మరమత్తు పనులు 20లక్షలకు 20 చోట్ల కూడా గుంతలు పూడ్చలేదు. అలాగే అల్లారుదిన్నె బ్రిడ్జిపై రంధ్రం పడడంతో అధికారులు హడాహుడిగా వారం రోజుల పాటు దారిని మూసి వేసి దాదాపు రెండు లక్షల రూపాయలతో రంధ్రం మరమత్తు పనులు చేపట్టారు. కేవలం బ్రిడ్జిపై ఒకచోట రంధ్రం



ఆలూరు,మొలగవల్లి గ్రామాల మధ్య ప్యాచ్ వేయని రోడ్డు

పూడ్చుడానికి రెండు లక్షలు వెచ్చించిన అధికారులు పక్కనే ఉన్న పడిపోయిన సైడ్ వాల్ ను నిర్మించడం మరిచారు. అయితే రంధ్రం పూడ్చుడానికి నిధులు మంజూరు కాలేదని అలాగే ఉంచితో ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున వెంటనే మరమత్తులు చేపట్టామని కోడుమూరు ఆర్‌ఆండ్‌బి డి.ఈ రవిచంద్ర తెలిపారు. కాని వారం రోజులపాటు రోడ్డును డైవర్షన్ చేసిన అధికారులు అత్యవసర నిధులు కింద మం జూరు చేసి బ్రిడ్జి పనులు పూర్తి చేసి ఉంటే బాగుండేదని వాహ నదారులు కోరుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో చేపట్టిన రోడ్డు మరమత్తు పనుల వల్ల వాహనదారులు కొద్ది వరకు సంతోష పడుతున్నా మళ్లీ వర్షాలు వచ్చాయంటే యథాస్థితికి చేరుకోవచ్చని అంటున్నారు. గతంలో రోడ్డు మరమత్తులపై వైసిపి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదని దాదాపు రాష్ట్ర,జాతీయ రహదారులను ఐదేళ్లకొకసారి రోడ్డులు వేయాలని 14 ఏళ్లుగా రోడ్డు పనులు కాని మరమత్తులు కాని చేపట్టకపోవడం వల్ల రోడ్డులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆదోని డివిజన్ ఈ.ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వంలో ఎటువంటి మరమత్తు పనులు చేయకపోవడం వల్ల కూటామి ప్రభుత్వం విడుదల చేసిన ప్యాచ్ వర్క్ పనులలో కాంట్రాక్టర్లు ముందు ఎక్కువ గుంతలు ఉన్న పనులు చేసి మిగతాచోట్ల వేసి వేయక కొన్నిచోట్ల తారు పూతతో పనులు పూర్తి చేసినట్లు చూపి నిధులు మింగుతున్నారు. ఆలూరు నుండి ఆస్పరి వయా మొలగవల్లి మీదుగా వేసిన ప్యాచ్ వర్క్ పనులు అసంపూర్తిగా జరిగాయి. అలాగే ఆలూరు నుండి పెద్దహోతూరు కు వేసిన ప్యాచ్ వర్క్ పనులలో కొన్ని చోట్ల పెద్ద గుంతలను పూడ్చి మిగిలిన చోట్ల అలాగే ఉంచివేశారు.



బ్రిడ్జిపైఈ రంధ్రం

రోడ్డు మరమత్తు పనులకు వచ్చిన నిదులు తక్కువగా ఉన్నందున పెద్దపెద్ద గుంతలను మాత్రమే పూడ్చామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఏది ఏమైనా ఆర్‌ఆండ్‌బి అధికారులు చూసిచూడని పనుల వల్ల కాంట్రాక్టర్లు జేబులు మాత్రం నిండుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. గత 10 ఏళ్లుగా బిల్లేకల్లు, చిన్నహోతూరు మీదుగా కొన్ని లక్షల రూపాయలు ప్యాచ్ వర్క్‌లకు కేగాయించగా ఇప్పుడు ఆలూరు నుండి ఆస్పరి, పెద్దహతూరు వరకు చేపట్టిన ప్యాచ్‌వర్క్‌ల వల్ల కాంట్రాక్టర్లు ప్రతి రెండేళ్లకొకసారి తమ జేబులు నింపుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఆర్‌అండ్‌బి రోడ్డుపై చేపడుతున్న పనులు ఎక్కడ ఎవరు చేపడుతారో అర్థంకాని పరిస్థితి నెలకొందని రోడ్డులు బాగుపడడం దేవుడెరుగుకాని కాంట్రాక్టర్లు మాత్రం బాగుపడ్డారు అనుటలో సందేహం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఉప కారాగారాన్ని కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలోని ముద్దాయిలతో మాట్లాడుతూ కారాగారంలోని న్యాయ సహాయ కేంద్రం ముద్దాయిలకు ఉచితమైన న్యాయ సహాయం అందజేస్తుందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే న్యాయ సహాయ కేంద్రం ద్వారా సహాయాన్ని పొందవచ్చన్నారు. ముద్దాయిల యొక్క కేసులకు సంబంధించి వాయిదా వివరాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. అలాగే న్యాయవాది ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేనట్లయితే ఆర్థిక సోమత లేని వారి కోసం న్యాయ సేవ సంస్థల ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఆన్లైన్ నెంబర్ 15100 ద్వారా సేవలను అభ్యర్థించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ కేంద్రం న్యాయవాది షాహినా బేగం, ఇంచార్జ్ ఉపకారాధికారి సుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

# రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభ బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే


వృషభ బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**గడివేముల మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండగ సందర్భంగా గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన ఉన్న దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నాడు ఫెస్టివల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభ బల ప్రదర్శన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టిడిపి యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఒంగోలు జాతి వృషభ బల ప్రదర్శన బండలాగుడు పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం మహా శివరాత్రికి నిర్వహించడం అభినందనీయమన్నారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు హాజరుకావడం చాలాసంతోషంగా ఉందన్నారు. ఒంగోలు జాతి వృషభ పోటీలలో 11 జతల వృషభ లు పాల్గొన్నాయని అందులో గెలుపొందిన వృషభ యాజమాన్యాలకు ఫెస్టివల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బహుమతులను అందజేస్తారని తెలిపారు. వృషబాల బాల ప్రదర్శన వద్ద ఎటువంటి సంఘటన జరగకుండా సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నాగార్జున రెడ్డి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గిరిబాబు, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణారెడ్డి, హైమావతమ్మ, సుభద్రమ్మ, వడ్డు లక్ష్మీదేవి, జయప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, బుగ్గారెడ్డి, కంది శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# చుంచుర్రగుడిలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**కృష్ణగిరి,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని చుంచుర్రగుడి గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు.ఉత్సవం సందర్భంగా నిర్వహించిన కబ్బడీ పోటీలను ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు ప్రారంభించారు. వృషభాలకు,బండలాగుడు పందెలను ప్రారంభించి తిలకించారు.26న జరిగిన భజన పోటీల్లో మొదటి బహుమతిగా లక్కసాగరం, ఆగవెలి,ఆలంకొండ భజన బృందాలు దక్కించుకున్నాయి.గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని ఊరేగింపు చెక్క భజన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలంకొండ నబీసాహెబ్, ఈ.ప్రకాష్గౌడు,ఈ.శేఖర్గౌడు,మాజీ సర్పంచ్ రామాంజనేయులు,మాజీ ఎంపిటిసి సభ్యులు కత్తి నగేష్,కత్తిబొట్టే వెంకటేషు, వెంకట రాముడు,బొంగొళ్ల టైలర్ బాలు, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# అమ్మవారికి వెండి వడ్డానం బహుకరణ

**డోన్రూరల్, మేజర్న్యూస్ః**

పట్టణంలోని రాజా కాంప్లెక్స్ అధినేత మహేష్గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం వడ్డానం బహుకరించారు. అదేవిధంగా చింతలపేట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అమ్మవారికి జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉంగరానిగుండ్ల మల్లికార్జునరాయల్ అమ్మవారికి 108 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందించారు. పత్తికొండ నీటిపారుదలశాఖలో పనిచేసే సూపరిండెంట్ కేఎం.మురళీ అమ్మవారికి రూ.25వేలు విలువగల ఐరన్ గేటును తయారు చేయించారు.మల్లికార్జునగౌడ్, శేషన్నగౌడ్ల ఆధ్వర్యంలో అమ్మవారికి, స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారని అమ్మవారి ప్రధాన సేవకులు ఏఈ.నాగరాజు పేర్కొన్నారు.



# చనుగొండ్లలో కబడ్డీ పోటీలు ప్రారంభం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న విజయ ప్రతాప్ రెడ్డి

**గూడూరు మేజర్ న్యూస్ :** చనుగొండ్ల గ్రామంలో శ్రీ నాగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో కబడ్డీ పోటీలను వైయస్ఆర్సీపీ నాయకులు విజయ ప్రతాపరెడ్డి ప్రారంభించారు. కబడ్డీ పోటీలకు వచ్చిన జట్టు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలన్నారు. ప్రతి జట్టుకు ఓటమి, గెలుపు సహజమన్నారు. ప్రతి క్రీడాకారుడు తోటి క్రీడాకారులతో స్నేహంగా మెలగి జట్టు విజయానికి కృషి చేయాలి అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించి మంచిది గుర్తింపును పేరును తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని తెలుగు యువత మండల అధ్యక్షుడు రంగస్వామినాయుడు, సందీప్నాయుడు అన్నారు. గురువారం వేముగోడు గ్రామంలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వేముగోడు గ్రామంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.65 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజి పనులు చేశారన్నారు. అలాగే గ్రామం నుంచి పొలాలకు వెళ్లే రోడ్డు ను ముళ్ల పొదలు కమ్ముకున్నాయని వాటిని క్లియర్ చేశారని దీంతో రైతుల రాక పోకలకు ఎంతో ఉపయోగం జరిగిందన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు గాను రూ.27లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రవ సంలో టీడీపీ నాయకులు వినోద్ కుమార్ గౌడ్, పెద్దయ్య, నరసింహులు, అంపయ్య, గోపాల్, పాండు. అంపన్న, హరికృష్ణ, శంకర్, రంగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లడుతున్న టీడీపీ నాయకులు

# మండలంలో బండలాగుడు పోటీలు




**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం బండలాగుడు పోటీలను నిర్వహించారు.స్థానిక మండలంలో అన్నప్ప దేవాలయం పరిధిలో బండలాగుడు పోటీలను దాతల సహకారంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలు పాలపండ్ల రెండవ కేటగిరికి వృషభల మధ్య పోటీలు నిర్వహించారు. బండలాగుడు పోటీలకు దాతలు మొదటి బహుమతిగా అల్లం రాజు 10,000రూపాయలను ,టీ.జీ వెంకటేష్ రెండవ బహుమతి 7500, ముందరింటి గోపాల్ మూడవ బహుమతి 5000 రూపాయలు, వెల్డింగ్ షాప్ గోపి నాలుగో బహుమతి 2,500 రూపాయలను అందజేశారు. పోటాపోటీగా సాగిన,ఈపోటీలలో సి.బెళగల్ గ్రామానికి చెందిన కురువ వీరేష్కి చెందిన వృషభలు మొదటి స్థానంలో నిలవగా , రెండో స్థానంలో నాగిరెడ్డికి చెందిన వృషభలు, మూడో స్థానంలో ప్రవీణ్ కి చెందిన వృషభలు, జి.మాధవస్వామి చెందిన వృషభలు నాలుగో స్థానంలో నిలిచాయి. విజేతలుగా నిలిచిన వృషభలకు దాతలు బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం అన్నప్ప దేవాలయ పరిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నప్ప దేవాలయం కమిటీ సభ్యులు, సర్పంచ్ పాండురంగన్న, వైఎస్ఆర్సిపి నాయకులు టీజీ వెంకటేష్, ముందరింటి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# చీటర్ కమ్మరి పరమేష్ ను అరెస్టు చేయాలి..?

**వందల మందికి నకిలీ ఫేక్ పట్టాలు అంటగట్టి రూ.లక్షల అర్జించిన వ్యక్తికి అండగా నిలుస్తున్న పోలీసులు..?**

**ఎస్సై అండతోనే నిందితుడు క్వాషి పిటిషన్ దాఖలు..!**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** నకిలీ ఫోర్జరీ ఫేక్ పట్టాలు క్రియేట్ చేసి ఇచ్చి మళ్ళీ బాధితున్నే బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తున్న కేసులో నిందితుడైన సిపిఎం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అని చెప్పుకుంటున్న కమ్మరి పరమేశును పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించాలని బాధితుడు బోయ నరసింహులు డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా గురువారం బోయ నరసింహులు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు నిల్చుని మీడియాతో మాట్లాడుతూ తాను ఇరుకు మట్టి మిద్దెలో నివసిస్తున్న నా దగ్గరకు కమ్మరి పరమేష్ వచ్చి ఇలా ఇరుకు గృహంలో కాపురం ఎన్నాళ్లు ఉంటావని నన్ను నమ్మబలికించి నా దగ్గర రూ.2 లక్షల 80 వేల రూపాయలు నగదు తీసుకొని నా కుటుంబ సభ్యుల నలుగురి పేర్లపై నాలుగు ఫేక్ ఇంటి పట్టాలు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఇచ్చాడని ఆయన ఆరోపించారు. అలాగే గ్రామంలోని సర్వేనెంబర్ 377 నందు ,సదరు పట్టాలకు స్థలం చూపి హద్దులు వేయండి అని తాను స్థానిక మండల రెవెన్యూ తాహశీల్దారు కార్యాలయం అధికారులను కోరగా నాపట్టాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 377 చెరువు అని చెరువుకు పట్టాలు ఎవరిచ్చారు అని పైగా ఇవి నకిలీ ఫోర్జరీ పట్టాలని తేల్చి చెప్పడంజరిగిందనిఅన్నారు. అదే విధంగా పట్టాలి ఇచ్చిన వ్యక్తి కమ్మరి పరమేష్ దగ్గరకు వెళ్లి అడగగా పట్టాలు నకిలీవని ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని నీకు నా స్థలంలో ఐదు సెంట్లు స్థలం ఇస్తానని ఒప్పుకొని ఇవ్వకుండగా పైగా నన్నే ఎస్సై దగ్గరికి పిలిపించి బూతులు తిట్టించడమే కాకుండా నన్ను బెదిరిస్తూ భయపెడుతున్న కమ్మరి పరమేశ్ పై,17 -02-2025 తేదీన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్థానిక ఎస్సై కమ్మరి పరమేష్ పై కేసు నమోదు చేయడం జరిగింది కేసు నెంబర్15/2025 సెక్షన్ 318(2),336(3), 340(2)351(2) కేసు నమోదు కాబడిన కమ్మరి పరమేష్ కనీసం స్టేషన్ పిలిపించడం గాని దండించడం కానీ జరగలేదనన్నా రు. కారణం కమ్మరి పరమేష్కి ఎస్సై సపోర్ట్ చేయడమే ఇందుకు నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. నిందితుడు పరమేష్ ని శిక్షించాల్సింది పోయి ఆయనకే వంతపాడడం ఎస్సై నిరంజన్ రెడ్డికి స్పెషల్ ఇంట్రెస్ట్ ఏమిటో తనకు అర్థం కావడం లేదన్నారు. కూలి పని చేసుకుని రెక్కల కష్టంతో బ్రతికే నన్నురూ 2 లక్షల 80 వేల రూపాయలు నగదు తీసుకొని మోసం చేసి నాకు నకిలీ ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టాలు ఇచ్చిన కమ్మరి పరమేష్ ను అరెస్టు చేసి నాకు న్యాయం చేయాలని కమ్మర్ పరమేష్ చేతిలో నాలాగా మోసపోయిన బాధితులు మండలంలో వందల మంది ఉన్నారని తెలిపారు. నకిలీ ఫోర్జరీ సంతకాలు పట్టాలు ఇచ్చి వందల మందిని మోసం చేసిన కమ్మరి పరమేష్కు స్టేషన్ బెయిల్ ఇవ్వకూడదని, పైగా ఎస్సై నిరంజన్ రెడ్డి నేరుగా హైకోర్టుకు వెళ్లి క్వాష్ పిటిషన్ దాఖలు చేసుకో అని నిందితుడికి చెప్పడంలో అంతర్యం ఏమిటో తనకు అర్థం కావడం లేదన్నారు. చీటర్ బ్లాక్ మెయిలర్ అయిన పరమేష్ పోలీసులు శిక్షించాల్సింది పోయి రక్షించాల్సిన ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.ఇప్పటికైన జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని పరమేశ్ ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన కోరారు.



పోలీస్స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న బాధితుడు బోయ నరసింహుడు

సూర్య





# ప్రభుత్వ భూమిపై ఆక్రమణదారుడి కన్ను..!

- రూ. కోట్ల విలువైన భూమిపై కన్ను
- మాస్టర్ ప్లాన్ రహదారి ధ్వంసం
- త్రిశంకు స్వర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్
- కోర్టులో ఉన్న పొలంలో సాగు
- కుందూ విస్తరణకు భూ సేకరణ చేసిన అప్పటి ప్రభుత్వం



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

నంద్యాల నడిబొడ్డులోని ప్రభుత్వ భూమిపై భూ ఆక్రమణదారుడు ఒకరు పంజా విసిరారు. రూ. కోట్లు పలుకుతున్న భూమిపై ఆక్రమణ దారుడు కన్నెశాడు. మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రహదారిని భారీ వాహనాలతో ధ్వంసం చేశారు. కోర్టులో ఉన్న పొలంలో సాగు మొదలు పెట్టాడు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌కు రహదా రి లేకుండా చేశాడు. ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్నట్లు చూపిస్తూనే పొలం తమ ఆధీనంలో ఉన్నట్లుగా చూపించే కుట్రకు పన్నాగం పన్నాడు. భారీగా విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసి పొలాలను సాగులోకి తీసుకొని వచ్చాడు. ప్రభుత్వ భూమిలో 10 అడుగుల మేర త్రవ్వకాలు జరిపా డు. ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకు న్నాడు. వివరాల్లోకి వెళ్లితే... గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో కుందూ విస్తరణకు అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కుందూ వెంట పలుచోట్ల భూ సేకరణ చేపట్టింది. నంద్యాల మున్సిపల్ కార్యాలయం వెనుక సర్వే నెంబర్ 415ను అప్పట్లో భూ సేకరణ చేశారు. 10.89 ఎకరాల విస్తీర్ణం కలిగిన సర్వే నెంబర్‌లో 1.60 ఎకరాలు కొందరు భాగస్తులది కాగా, మిగిలిన 9.29 ఎకరాలు రసూల్‌ఖాన్‌తోపాటు అన్నద మ్ములు, అక్కాచెల్లెళ్ళు పంచుకున్నారు. మొత్తం సర్వే నెంబర్‌ను ప్రభుత్వం భూ సేకరణ చేసి నగదును యజమానులకు చెల్లించింది. ప్రస్తుతం ఆ భూమిలో 50 సెంట్లు విద్యుత్ సబ్ స్టేషన్‌కు కేటాయించడంతో ఆ శాఖ విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మించింది. నంద్యాల మున్సిపల్ కార్యాలయం నుంచి 60 అడుగుల మాస్టర్ ప్లాన్‌లో రహదారి ఉంది. అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తమ వ్యాపారంలో భాగంగా సర్వే నెంబర్ 415 వరకు 60 అడుగుల రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. గురువారం రసూల్‌ఖాన్ కుమారులతోపాటు మరి కొందరు మాస్టర్ ప్లాన్ రహదారిని భారీ వాహనాల తో ధ్వంసం చేశారు. 415 సర్వే నెంబర్‌లోని ఇతరుల పొలంలో రోడ్డుకు అడ్డంగా త్రవ్వకాలు జరిపారు. సర్వే నెంబర్ 416లో రియల్ ఎస్టేట్ వ్యాపా రులు ప్లాట్లుగా విభజించి రోడ్లను నిర్మిం చుకున్నారు. ఉదయం అక్కడికి చేరుకునే సరికి రహదారి ధ్వంసం కావడంతో సమీపంలోని భూ యజమా నులకు సమాచారం అందించారు. భూ యజమా నులు అక్కడికి చేరుకునే సరికి మాస్టర్ ప్లాన్ రహదారితోపాటు ప్రక్క పొలంలోని రహ దారిని ధ్వంసం చేయడంతో టూ టౌన్ పోలీసులకు సమా చారం అందించారు. సీఐ ఇస్మాయిల్ అక్కడికి చేరుకొని భూ యజమానులతోపాటు రసూల్ ఖాన్ కుమారులతో మాట్లాడారు. సర్వే నెంబర్ 415 కోర్టులో ఉందని రసూల్ ఖాన్ కుమారులు సీఐ దృష్టికి తెచ్చారు. కోర్టులో ఉన్న పొలంలో ఎలా త్రవ్వకాలు జరుపుతారని ప్రశ్నించారు. తమ పొలాల్లోకి అధికారులు ఎవరూ రాకుండా కోర్టులో స్టే ఉందని రసూల్‌ఖాన్ కుమారులు వాధించారు. రహదారిని ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని పత్రాలను తీసుకొని పోలీసుస్టేషన్‌కు రావాలని ఆదేశించారు. ప్రభుత్వం భూ సేకరణలో స్వాధీనం చేసుకున్న మొత్తం సర్వే నెంబర్ 415లోని 10.29 ఎకరాలలో రసూల్ ఖాన్ కుటుంబ సభ్యులు 9.29 ఎకరాల్లో 50 సెంట్లు విద్యుత్ సబ్ స్టేషన్‌కు పోగా మిగిలిన పొలంలో 2 ఎకరాల్లో 10 అడుగుల మేర లోతుకు త్రవ్వకాలు జరిపారు. మిగిలిన సుమారు 6 ఎకరాల్లో సాగులో భాగంగా భూమిని చదును చేసి నీరు పెట్టారు. ప్రభుత్వ భూమి తమ ఆధీనంలో ఉన్నట్లు చూపించే ప్రయత్నం కుట్రకు తెర లేపారు. ప్రభుత్వ భూమిలో 10 అడుగుల మేర త్రవ్వకాలు జరిపితే అప్పటి, ఇప్పటి అధికా రులు ఏం చేశారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తుంది. ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్ కు రహదారి లేకపోవడంతో నిర్వహణ త్రిశంకు స్వర్గంలోకి పడిపోయింది. భూ ఆక్రమణదారుడు సబ్ స్టేషన్‌కు వెళ్ళేందుకు రహదారి లేకుండా చేశారు. భూ ఆక్రమణ విషయం గుప్పుమనడంతో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ నివేదిక సమర్పించాలని నంద్యాల రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. నంద్యాల అర్బన్ రెవెన్యూ అధికారులు రసూల్ ఖాన్‌తో మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూమి లో సాగు చేయడాన్ని రెవెన్యూ అధికారులు తప్పు పట్టినట్లు తెలుస్తోంది. వెంటనే సాగు ప్రయత్నా లను నిలుపుదల చేయలని, లేని పక్షంలో చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించి నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మరి ప్రభుత్వ భూమి ఆక్రమణపై అధికారులు ఎలాస్పందిస్తారోవేచి చూడాలి.



## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్చి 1న మంత్రాలయంకు వస్తున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్, గెస్ట్‌హౌస్, శ్రీ రాఘవేంద్రస్వామి ఆలయ ప్రాంగణాలను పరిశీలించారు. అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్రస్వామిని లోకేష్ దర్శించుకుంటారు. రాఘవేంద్ర స్వామి మఠంలో గురుభక్తోత్సవాల అవార్డు ప్రధానోత్సవంలో పాల్గొంటారన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ యువ నాయకులు రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, వెంకటేష్, తహశీల్దార్ రవి, సిఐ రామాంజులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచకం కట్టలు తెంచుకుంటోంది

### – పోసాని కృష్ణ మురళీ అరెస్టును తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచకం కట్టలు తెంచుకుంటోందని, సిఎం చంద్రబాబు నియంత పాలన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ప్రముఖ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కక్షలతో రాజకీయ ప్రత్యర్థులు,కళాకారులను, విశ్లేషకులను అరెస్టు చేస్తున్నారన్నారు. పోసాని కృష్ణమురళి కొన్ని నెలల క్రితమే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారని, తన కుటుంబ సభ్యుల అభిమతం మేరకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఎలాంటి రాజకీయ అంశాలపై ఇక మాట్లాడనని చాలా స్పష్టంగా చెప్పారన్నారు. అయినా సరే చంద్రబాబు సర్కార్ తన క్రూరత్వాన్ని ఆపలేదన్నారు. మహా శివరాత్రి రోజున హైదరాబాద్‌లో ఆయన ఇంటికి రాత్రిపూట పోలీసులను పంపి అరెస్టు చేయించారన్నారు. ఈ తరహా రాజకీయాలు రాష్ట్రానికి త్రీవ నష్టం చేకూరుస్తాయన్నారు. భవిష్యత్తులో కూడా ఇవే సంప్రదాయాలు కొనసాగితే ఒక్కసారి పరిస్థితులను ఊహించుకోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి అక్రమంగా వ్యవహరిస్తే ఎవరినీ విడిచి పెట్టేది లేదని ఆయన అన్నారు.

## బ్రహ్మోత్సవాల విధుల్లో అందరి సేవలు అభినందనీయం

### నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని,విధుల్లో అందరి కృషి అభినందనీయమని నంద్యాల జిల్లా ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ముఖ్యమైన శైవ క్షేత్రాలతో పాటు,శ్రీశైలం బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అందరూ సమన్వయంతో భక్తుల భద్రత, క్షేమమే లక్ష్యంగా బాగా పని చేసి విజయవంతంగా పూర్తి చేసామని,చివరి రోజు రథోత్సవం కన్నుల పండుగగా జరిగిందన్నారు. హోంగార్డు స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా కృషి చేశారన్నారు.ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కర్నూలు సమాచార శాఖ డిఐపీఆర్వో జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి 31.05. 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సం బంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబం ధాల శాఖ అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో అందచేయాలని డిఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీశైలంలో చిరుత పులి మృతికి మానవ ప్రమేయం లేదు

### అటవీశాఖ అధికారులు



చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలోని రుద్రపార్క్ వద్ద బుధవారం గుర్తించిన చిరుత పులి మృతిలో మానవ ప్రమేయం లేదని శ్రీశైలం అటవీ శాఖ అధికారులు తెల్చారు.వెటర్నరీ ఆఫీసర్ నాగార్జున సాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వు డాక్టర్ జుబేర్ వలి,వైల్డ్ లైఫ్ ఎక్స్పర్ట్ వెటర్నరీయన్ అరుణ్ వెస్లీ ఆధ్వర్యంలో చిరుత కళేబరానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించారు.తదుపరి విచారణ నిమిత్తం చిరుత పులి శరీర భాగాల సాంపిల్స్‌ను సంభంధిత ల్యాబోరేటరికి పంపడం జరిగిందన్నారు. శ్రీశైలం సబ్ డీఎఫ్ఓ మహమ్మద్ అబ్దుల్ రఫూఫ్,రేంజర్ సుభాష్, సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్, బీట్ ఆఫీసర్ మంజునాథ్ ఠాకూర్ ఉన్నారు.

## ఎస్‌బి ఏఎస్ఐపై ఆకతాయిలు దాడి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏఎస్ఐగా పనిచేస్తున్న మాధవరెడ్డిపై తాగిన మైకంలో కొంతమంది ఆకతాయిలు దాడికి పాల్పడ్డారు. గురువారం నంద్యాల చెక్‌పోస్టు వద్ద కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి గొడవ పడుతుండగా గొడవ జరుగుతున్న విషయాన్ని గమనించిన ఏఎస్ఐ వారిని వారించి గొడవపడొద్దని సర్ది చెప్పేందుకు వెళ్లారు.దీంతో తాగిన మైకంలో ఉన్న ఆకతాయిలు ఏఎస్ఐ మాధవరెడ్డిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ దాడిలో ఏఎస్ఐ మాధవరెడ్డి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం అధికంగా జరిగింది. స్థానికులు,3వ పట్టణ పోలీసులు మొదటగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మైక్యూర్ ఆసుప్రతికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు ఆసుప్రతికి వెళ్లి మాధవరెడ్డిని పరామర్శించారు.